135) బౌళి

ప॥ అర్వులు బొబ్బలు నవె వినుడు । యేర్పడ నసురల నిటువలె గెలిచే ॥

చ॥ కూలినతలలను గుజ్జుపుడొక్కలు । నేలపై బారిననెత్తురులు ।
వోలి జూడ డిదె వుద్ధగళలీరణ- । కేలిని విష్వక్సేనుడు గెలిచె ॥

చ॥ పడినరథములు బాహుదండములు । కెడసినగజములు గొడుగులును ।
అడియాలము లివె అక్కడ విక్కడ । చిడుముడి విష్వక్సేనుడు గెలిచె ॥

చ॥ పగుల పగుల వృషభాసురుని జంపె । పగ నీగె ఆతనిబలములతో ।
అగపడి శ్రీవేంకటాధిపుపంపున । జిగి గలవిష్వక్సేనుడు గెలిచె ॥